రాగం: కేదారగౌళ

తాళం: మిశ్రచాపు

చెలులాల చూడరె ఈ చెలిభాగ్యము
అలమేలుమంగ ఈకెకబ్బెను ఈ భాగ్యము

1. పతి దయ గలిగిన పడతిదీ భాగ్యము
అతడు మాటమీరనీదది భాగ్యము
సతతము బాయక జంటైవుండేది భాగ్యము
అతివలెందరుగల్లా నదియేమిచెప్పరే

2. శ్రీవేంకటేశుడేలె మచ్చిక నీసతిది భాగ్యము
ఆవేళ నాతడు మెచ్చినది భాగ్యము
తావుకొని ఎప్పుడూ దనవాడౌటే భాగ్యము
ఏవనితలనేర్పులు ఇక నేమిచెప్పరే